# బోనస్ అద్దె

ఈ వారం శృంగార కథ

"హైదరాబాద్ నగరంలో బ్రహ్మచారులకు అద్దె ఇల్లు దొరికిందంటే, అది వారి అదృష్టమైనా అయ్యుండాలి, లేకపోతే ఆ యింట్లో పెళ్ళికాని అమ్మాయిలైనా ఉండి ఉండాలి" అని కాలేజీలో చేరిన మొదట్లో మా క్లాస్‌మేట్స్ జోక్ చేసేవారు.

నేను మాత్రం ఎక్కువ శ్రమపడకుండానే రూం సంపాయించుకోగలిగాను. మూడు పోర్షన్‌లు కల్గిన ఆ యింట్లో, నాతోబాటు మరో ఫ్యామిలీ అద్దెకుంటోంది. వాళ్ళు కింది పోర్షన్‌లో ఉంటారు. ఓనర్ వాళ్ళు, నేను పై రెండు పోర్షన్‌లలో ఉంటున్నాము.

ఓనరు వాళ్ళింట్లో ఎక్కువమంది లేరని... నిశ్శబ్దంగా ఉండే ఆ ఇంట్లోని వాతావరణాన్ని బట్టి ఇట్టే గ్రహించాను. ఒక ముసలమ్మ, ముప్పై నుండి ముప్పై ఐదు సంవత్సరాల మధ్య నుండే ఆమె కూతురు ఉంటున్నారని తెలుసుకున్నాను.

ఆ ఆంటీ పేరు 'సుమిత్ర'.

మధ్యవయసులో ఉండటం వల్ల పక్వానికొచ్చిన బంగినిపల్లి మామిడిపండులా... అవయవ సంపద పుష్టిగా, నిండుగా ఉండి, చూపరులను కనీసం ఒక్కసారైనా ఈనిడను తనివితీరా అనుభవించందే, జన్మసార్థకం కాదు అని అనుకునేంత అందం సుమిత్రాంటీది.

రూంలో చేరిన వారం రోజులలోనే ఇద్దరం చాలా ఫ్రీ అయిపోయాము. నేను సాయంత్రం కాలేజీ నుండి రాగానే ఏవేవో కబుర్లు చెప్పేది నాతో. తను మల్లెపూవులు కుట్టుతూనో, కూరగాయలు తరుగుతూనో మాట్లేడేది.

సుమిత్రాంటీ... మహా మాటకారి. ఆమె మాట్లాడుతున్నప్పుడు మరోవైపు ధ్యాసే వెళ్ళదు. ఎర్రని పెదవుల మధ్య నుండి వచ్చే పలుకులు వినడానికి నేను ఎంతో ఆసక్తి కనబర్చేవాణ్ణి. కాలేజీలో ఉన్నప్పుడు, ఎప్పుడెప్పుడు ఇంటికెళ్దామా, ఆంటీతో ఎపుడెప్పుడు మాట్లాడుతానా అని ఆరాటపడేవాణ్ణి.

దానికి కారణం...

సుమిత్రాంటీ, పైట కొంగు సరిగ్గా వేసుకోడం మీద అంత ఇంట్రస్టు చూయించేది కాదు. ఫలితంగా పైటకొంగు స్థానభ్రంశం చెంది, భారీ వక్షసంపద మధ్య నుండే సన్నటి గీత స్పష్టంగా, లోతుగా కన్పించేది. వక్షద్వయం దాదాపు సగం కనిపించే విధంగా... జాకెట్ ధరించేది. ఆ జాకెట్‌కు కూడా పై రెండు హుక్స్ పెట్టేది కాదు... ఆమె కుడిస్థనంమీద స్పష్టంగా కనిపిస్తున్న పుట్టుమచ్చను తాకాలని.... తెగ ఇదయిపోయేవాణ్ణి.

మొదటిసారి ఆమెను చూసినప్పుడే అనుకున్నాను. 'వ్వాటే బ్యూటిఫుల్ ఆంటీ' అని. 'ఇద్దరు కన్న ఎక్కువ ఉండొద్దు' అని ఇంటి ఓనరు ముసలమ్మ కండీషన్‌ను దృష్టిలో పెట్టుకొని, ఇంక మరొకడు ఎందుకు? పానకంలో పుడకలాగా— అని వెంటనే అడ్వాన్స్ ఇచ్చి మరుసటి రోజే వచ్చి చేరిపోయాను.

ఓ రోజు పనుండి, ఆంటీ వాళ్ళింట్లోకి వెళ్ళాను. హాలులో ఎవరూ కనిపించలేదు. ఇరవై నాల్గింటలూ ఆ హాలులోనే తిరగాడే ముసలమ్మ కూడా కనిపించలేదు.

ఆంటీ.... అంటూ పిలిచాను.

"............."

మరోసారి, 'ఆంటీ' అని పిలిచాను.

ఆ గదిలో ఓ మూలకున్న అటాచ్డ్ బాత్‌రూం నుండి స్నానం చేసి బయటికొచ్చింది సుమిత్రాంటీ.

లంగా వేసుకుని ఉండడం వల్ల... కాళ్ళు... తెల్లగా... ముద్దు పెట్టుకునేంత అందంగా కనిపించాయ్. భుజం మీద చీరను మాత్రం చుట్టుకుంది. లోపల బ్రా లేదని..... స్పష్టంగా కన్పిస్తున్న... భారీ వక్షాలు సాక్ష్యం చెబుతున్నాయి. ఎత్తుగా పైకి ఉబికి తమ ఉనికిని తెలియచేస్తున్నాయి. నల్లటి కురుల మీద... నీటి బిందువులు ముత్యాల్లా మెరుస్తున్నాయ్. గుండ్రటి నిండైన తెల్లని మోహంలో... ఎర్రటి స్టిక్కర్ పెట్టుకోడం వల్ల... అందం ఎన్నోరెట్లు ద్విగుణీకృతమయ్యింది.

"ఏంటి కిరణ్"? అడిగింది ఆంటీ.

అప్పటికి గాని తేరుకోలేక పోయాను నేను. కొద్ది క్షణాల తర్వాత

'....అ...అ...అది, మ...మ...మళ్లీ కలుస్తా'నని గభాల్న వెనక్కి తిరిగి నా రూంలోకి వచ్చేశాను.

మంచం మీద బోర్లా పడుకుని, దిండులో మొహం దాచేసుకున్నాను. అతి లావణ్యవతియైన సుమిత్రాంటీ రూపమే మాటి మాటికీ గుర్తుకొస్తోంది. నా జీవితంలో మొట్ట మొదటిసారిగా 'అలా'.... ఓ స్త్రీని.... అంతే దగ్గర్నుండి చూడడం... అర్ధనగ్నంగానే ఉన్నా... నాకు మాత్రం పూర్తి నగ్నంగా ఉన్నట్టు కన్పించింది.

నా కళ్ళను నేనే నమ్మలేక పోతున్నాను.

... ఏమనుకుందేమో!? ...ఏమన్నంటుందా?!

భయం వేయసాగింది.

పైకి తిరిగి వెల్లకిలా పడుకున్నాను. రెండు చేతులు నెత్తికింద పెట్టుకొని ..... అలాగే ఆలోచిస్తూ నిద్రలోకి జారుకున్నాను.

కొద్ది సేపయిం తర్వాత.......

లేచి, చూసేసరికి గడియారంలో పెద్దముల్లు, చిన్నముల్లు ఒక్క దగ్గర కలుసుకొని ఉన్నాయ్.

... ఠంగ్... ఠంగ్... ఠంగ్... మంటూ పన్నెండుగంటలు కొట్టింది గోడ గడియారం. మొహం కడుక్కొని.... ఫోంవేసి వీక్లీ తిరగేస్తు కూర్చున్నాను.

'కిరణ్!' రూం డోర్ దగ్గర నిల్చుని... సుమిత్రాంటీ.

స్టీరియో స్టాప్ బటన్ నొక్కి... మ్యాగజైన్ టేబిల్ మీదుంచి...... వచ్చాను డోర్ దగ్గరికి.

'కిరణ్! నేను, క్రింద అద్దెకుండే లక్ష్మీ ఆంటీ కలిసి సినిమాకెళ్తున్నాం. సిటీలో ఏ సినిమా బావుందో చెప్పవూ! అని అడిగింది క్లోజ్‌గా చూస్తూ.

ఉదయం 'ఏమీ జరగలేదన్నట్టు'గా, ఆమె

ఆనంద్ ప్రకాష్

మాటలలో ఈజీవేస్.

సుమిత్రాంటీ అలా... ఫ్రీగా అడగడం వింతగా తోచినా, అంతకంటే రెండింతలు సంతోషపడ్డాను 'బతికానురా బాబూ!' అనుకొని.

'గొప్ప జాణ' అనుకున్నాను మనసులో.

వేవిలో మంచి సినిమా ఉంది. దానిపేరు..... మధ్యలోనే ఆగిపోయాను.

ఆ పేరుని ఎలా చెప్పాలి? ఒకవేళ చెబితే... ఆ పేరులోని నిగూఢంగా ఉన్న భావాన్ని అర్థం చేసుకుని..... కొద్దిసేపు సంశయించి ధైర్యంగా 'వెనిటీగ' అని చెప్పాను.

'ఫ్యాంమ్యా' అను దానిమ్మ పళ్ళవరుసను పొసుక్కున మెరిపించి క్రిందికి దిగింది. ఏదో గుర్తుకు వచ్చిన దాన్లా గబ గబా వెనక్కి తిరిగి వచ్చి—

'నవల్ని లైబ్రరీ నుండి తెచ్చి చాలా రోజులైంది కిరణ్! ఎప్పుడో చదివేశాను. కానీ, రిటర్న్ చేయడానికి టైము దొరకడం లేదు. సాయంత్రం వెళ్లి కొత్తవి తెచ్చిపెట్టవా! ప్లీజ్' అని చెప్పి వెళ్ళిపోయింది.

సుమిత్రాంటీ, లక్ష్మీ ఆంటీ మాటలు కింది నుండి వినిపించాయి. కొద్ది సేపటికి.... బుర్ర్ర్ర్... అని వెళ్ళిన ఆటో శబ్దం వినపడింది.

తిరిగి టేబుల్ దగ్గరికి వచ్చి, వీక్లీ తిరగేస్తూ కూర్చున్నాను.

● ● ●

"అమ్మా! త్వరగా రెడీ అవ్వు. మా సెక్షన్‌లోని కొలీగ్స్‌మంతా రెండ్రోజుల పిక్నిక్‌కి ప్లాన్ వేశాం. ఇంటి వద్ద పిల్లలుంటారు. పెద్దవారు లేరిదే... పిల్లల్ని విడిచి... ఇంటిని విడిచి ఎలా వెళ్ళడం?... అందుకే నీవూ రావాలి".

"మీ అక్క సినిమాకని వెళ్ళింది. సాయంత్రం వరకు ఆగు, చెప్పివెళ్దాం" అని అంది ముసలమ్మ.

"ఉదయమే వద్దామనుకున్నాను. కానీ, బస్సులు వీలుపడలేదు. మధ్యాహ్నం మూడు గంటలకల్లా ట్యాంక్ బండ్ వద్ద కలవాలని అనుకున్నాం. ఇపుడు ఒంటి గంట కావొస్తోంది..." అంటూ తొందర చేశాడు, సుమిత్రాంటీ తమ్ముడు.

గదికి తాళం వేసి, ముసలామెను వెంట తీసుకెళ్లాడు ఆయన.

సాయంత్రం సుమిత్రాంటీ వచ్చింది. తన దగ్గరున్న మరొక తాళం చెవితో తాళం తీసి, లోపలికెళ్లి బ్యాగ్‌ని టేబిల్‌పై విసిరి...

**"జ్ఞాపకశక్తి"**

మధు జ్ఞాపకశక్తి పోయిందని ఓ డాక్టరు దగ్గరకు వెళ్ళి వైద్యం చేయించుకున్నాడు.

సగం మందులు వాడి, మిగిలిన మందులు తిరిగి ఇచ్చేస్తూ...

"సగం గుణం కనిపించింది అది చాలు, డాక్టరు బాబు!"

"అదేంటయ్యా?"

"రావలసిన బాకీలు గుర్తుకొస్తున్నాయి తీర్చవలసిన అప్పులు గుర్తుకురావటం లేదు. ఇంతకన్నా ఏం కావాలి డాక్టరు బాబూ!...

డాక్టరు...!!

వి. నరసింహశర్మ

స్నానానికని బాత్‌రూంలో కెళ్లింది.

స్నానం చేసి వచ్చి, సినిమా చాలా బావుంది... అని అంది నాతో.

'నేను మూడుసార్లు చూశానాంటీ'... అని లైబ్రరీ నుండి తెచ్చిన రెండు నవలలను సుమిత్రాంటీకి అందించాను.

తీసుకొని నవల పేరు చూసింది. చివరి అట్ట వెనుకున్న అక్షరాలను చదివి, చిన్నగా నవ్వుతూ....

"నీవు చదివావా?" అని అడిగింది సిగ్గుపడుతూ....

"ఆ నవలలంటే నాకు చాలా ఇష్టం. ఎన్నోసార్లు చదివా" నన్నాను.

ఆ మాటలు అన్నంతనే, సుమిత్రాంటీ చెంపలు గులాబీ రంగులోకి మారడం స్పష్టంగా చూశాను. కనురెప్పలను భారంగా పైకెత్తి, నన్ను చూసి లోపలికెళ్లి పోయింది.

రాత్రి పదకొండు గంటలయ్యింది.

ఎంత ప్రయత్నించినా నిద్దుర రావడం లేదు. ఏవేవో ఆలోచనలు. సుమిత్రాంటీ కొంతలు తలుచుకోగానే నరాలన్నీ జివ్వుమన్నాయి.

సుమిత్రాంటీతో తనివి తీరా, కనీసం ఒక్కటంటే ఒక్కసారైనా, ఆ పొందు కావాలని ఎన్నో రోజులుగా అనుకుంటున్నా... నాలోని ఆ కోరికను ఎలా తెలియజెయ్యడం!?

కృత్రిమ తృప్తితో వయసంతా వృధా పోతోందని చాలా ఫీలయ్యాను. ఈ రోజు వదులుకుంటే, మరెప్పుడూ సాధ్యం కాదు. ఆ ముసలామె ఉంటుంది కదా!

ఇక ఉండలేకపోయాను.

నేనుండే రూంకి ప్రక్కనే వాళ్ళ తలుపు ఉండడంతో... నక్కి, నక్కి పోవడాలు లేకుండా, జంకు భయం లేకుండా వెళ్ళి తలుపు తట్టాను మెల్లిగా.

డోర్ తీసి, 'ఏంటి కిరణ్, ఏమైంది?' అని మృదువుగా అడిగింది.

"........."

"మాట్లాడవేం?".



"ఏం లేదు ఆంటీ" అని తిరిగి వచ్చేశాను.

ఐదు నిమిషాల తర్వాత, తిరిగి తలుపు తట్టడాన్కి వేలిని డోర్ మీద వేశాను... అంతే... డోర్ కొద్దిగా జరిగింది.



## కంప్యూటర్ వి

"ఏంటి? క్రిందటి సంవత్సరం మీ కంపెనీకి అమ్మిన కంప్యూటర్‌తో యింతవరకూ పని ప్రారంభించ లేదేం? పైన మేమ ఖరు పేనప్టే వుందేం?" ఆశ్చర్యంగా అడిగేడు సేల్స్ రిప్రజెంటేటివ్.

"అది వాడకపోంట్టే మా కంపెనీ ఉత్పత్తి ప్రమాణాలు, మా ఉద్యోగుల సమర్థత పెరిగాయి" చెప్పాడు మేనేజర్.

"అదెలా?" ఆశ్చర్యంగా అడిగాడు సేల్స్ రిప్రజెంటేటివ్.

"కష్టపడి పన్లేయకపోతే అందరినీ ఉద్యోగంలోంచి తీసేసి, వాళ్ళ బదులు ఆ కంప్యూటర్‌ని ఉపయోగించుకుంటావని చెప్పా" అసలు సంగతి చెప్పాడు మేనేజర్.

భమిడిపాటి వెంకటేశ్వరరావు

"ఘడియ పెట్టుకోలేదేమో...?!" అనుకున్నాను.

లోపలికెళ్లాను.

ఎదురుగా బెడ్ మీద సుమిత్రాంటీ వెల్లకిలా పడుకొని ఉంది. నీలిరంగు బెడ్ లాంప్ కాంతిలో మెరిసిపోతోంది... సీలింగ్ ఫ్యాన్ నిశ్శబ్దంగా తిరుగుతోంది.

దగ్గరిగా వెళ్ళాను.

ఫ్యాన్ గాలికి మొహం మీద పడ్డ ముంగురులను సున్నితంగా జరిపాను.

గుండ్రటి మొహాన్ని రెండు వేతులతో తాకీ తాకనట్టుగ పట్టుకొని, దొండపండంత సైజులో ఉన్న ఎర్రటి పెదాలకు మెల్లిగా నా పెదాలను క్రిందికి తెచ్చి కలిపాను.

తడిగా అన్పించింది.

చాలా సేపు అలాగే మకరందాన్ని గ్రోలుతూ ఉండిపోయాను.

నా నాలుకతో ఆంటీ నాలుకను తాకాను... జిహ్వా యుద్ధం... ఇలా కొన్ని వేల సెకండ్లు యుద్ధం చేసి, చేసి..... మొహం లేపి ఆమె కళ్ళలోకి చూశాను.

ఎప్పుడు కళ్ళు తెరిచిందో ఏమో?! నావైపే చూస్తూ, చిన్నగా 'స్మైల్' యిచ్చి, 'గోహెడ్' అన్నట్టుగా కనుబొమ్మలను కదిలించింది.

అంతే... సల సల కాగుతున్న కోరికకు మరింత నిప్పు పెట్టినట్లయ్యింది.

ఒక్కసారి మన్మథుడిలా విజృంభించాను.

నా చూపుడి వ్రేలిని పెదవులపై నుండి క్రిందికి... గొంతు మీదికి... ఇంకా క్రిందికి తెచ్చి... జాకెట్ ఫస్ట్ హుక్ వద్ద ఆపేశాను.

సుతారంగా ఒక్కొక్కటి విప్పాను.

బంధ విముక్తులైన ఖైదీల్లా ఉన్న వక్షద్వయం, ఒక్కసారి బయటికి పొంగాయి.

మెల్లిగా వీణను మీటినట్టు వక్ష అగ్రభాగాన్ని స్పృశించాను.

కోటి సంగీత ధ్వనులు శ్రావ్యంగా వచ్చి చెవిని తాకినట్టు, రతీదేవిలా నడుమును మెలికతిప్పి, మత్తుగ మూలిగింది ఆంటీ.

వక్షభాగం అణువణువు తాకాను.

అమృతాన్నంతా... పూర్తిగా ఐపోయేంత వరకు జుర్రుకోసాగాను.

కొన్ని క్షణాల తర్వాత... ఇంకా క్రిందికి దిగాను... లోతైన బొడ్డు... ముద్దు పెట్టుకున్నాను. మత్తు ఆవరించింది.

ఆ తర్వాత, బొడ్డుకు కొద్ది క్రిందుగా చీర కుచ్చిళ్ళు... వయ్యారంగా జఘన భాగాన్ని కదిలించింది నడుమును పట్టుకోగానే.

అతి సున్నితంగా....

కంసాలి బంగారు నగకు నగిషీలు చెక్కడంలో చూపించేంత డెలికేటెడ్‌గా.... లోపల వేలు పెట్టి కుచ్చిళ్ళను ఊడదీశాను.

చీరను పూర్తిగా తీసేశాను.

బంగారం రంగులో ఉన్న అరటి బోదె ల్లాంటి తొడలను ముద్దులతో తడిపాను. మోకాలి చిప్పల వద్ద మోహాన్ని ఉంచి, పైవైపుగా దృష్టి సారించాను.

పొత్తి కడుపు.

బొడ్డు.

నిండుకుండల్లా పైకి ఉబికున్న వక్షాలు.

వరసగా ఒక్కొక్కటినీ... తనివితీరా చూశాను. ప్రతి అణువణువు స్పృశించాను. ముద్దు పెట్టుకున్నాను. ముట్టుకోనిది ఒక్కటే... అది!

అక్కడ కూడా ముద్దు పెట్టుకోవాలన్న ఆతృతతో మోహాన్ని క్రిందికి తెస్తుండగా 'ఏయ్...' అంది ఆంటీ... "చిన్నపిల్లలు అక్కడకి వెళ్లొద్దమ్మా" అని వారిస్తున్నట్టు.

సుమిత్రాంటీ మాటలను నేనే మాత్రం వినిపించుకోలేదు... తమకంగా... ముద్దును పూర్తి చేశాను.

ఇంకొద్ది క్షణాల తర్వాత... అతి ముఖ్యమైన కార్యాన్ని ప్రారంభించి... పరిపూర్ణమైన తృప్తితో ఒకేసారి ఇద్దరమూ ముగించాము.

ఉప్పెనలా ఎగిసిపడ్డ అలలు... ఇద్దరిలో చల్లారాయి.

నా మొహం నిండా స్వేద బిందువులు తుడుచుకుంటూ విజయోత్సాహంతో కన్ను గీటాను.

బదులుగా...

"శభాష్" అన్నట్టుగా కన్ను గీటింది సుమిత్రాంటీ.

అద్దె ఇవ్వడాన్కి వెళ్ళి, సుమిత్రాంటీ చేతిలో మూడొందలు ఉంచాను. లెక్క పెట్టుకొని తక్కువిస్తున్నట్టుగా బెరుగ్గా చూసింది.

"సరిగ్గా ఉన్నాయి ఆంటీ... కావల్సిస్తే మరోసారి లెక్కబెట్టుకోండి" అని అన్నాను.

"ఇంకా వెయ్యి రూపాయలు" కోపంగా అడిగింది.

ఇంత కోపం సుమిత్రాంటీలో ఎప్పుడూ చూళ్లేదు నేను.

వినయంగానే, 'ఎందుకు?' అని అడిగాను.

"ఏమీ తెలియనట్టు నటిస్తే... ఊరుకుంటాననుకుంటున్నావేమో?! చీర, జాకెట్టు చింపుకొని ఇంట్లో మా అమ్మ లేనిది చూసి, బలవంతం చేయడానికి ప్రయత్నించావని పోలీస్ రిపోర్ట్ ఇవ్వగల్ను.... కమాన్" హెచ్చరించింది ఆంటీ.

ఎవడికన్నా చెపితే— ఈమె ముందు తన శక్తి సామర్థ్యాలు చూయించడం కోసం, నాలుగు తన్నులు ఎక్కువ తంతాడు. '

ఇక ఆలోచించలేకపోయాను.

నోర్మూసుకుని రూంలోకి వెళ్ళి ఫస్ట్ ఇయర్ ఫీజ్, బుక్స్, చేతి ఖర్చులకని నాన్నగారు పంపించిన మొత్తం ఆరొందలు, తర్వాత తీసుకుంటానని ఓ ఫ్రెండ్ ఇచ్చిన నాల్గొందలు తెచ్చి యిచ్చాను.

ఇంత పెద్ద చేదు సంఘటనను, నా జీవితంలో మొట్ట మొదటిసారిగా అనుభవించిన నేను, పెట్టా, బేడా సర్దుకొని మరుసటిరోజే ఖాళీ చేశాను ఆ ఇంట్లోంచి.

ముమ్ముందు జీవితంలో మరే 'ఆంటీ'ని ఆ దృష్టితో చూసి, ఉద్రేకపడి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త పడ్డాను.

"విల్"

"ఎవరైనా మరణ శాసనం వ్రాయకుండా చనిపోతే దానిని "యిన్ టెస్టేట్" అంటారు. మరి నువ్వు 'నిమిటి రాశావేంటి?" పరీక్ష రాసి వచ్చిన కొడుకుని అడిగేడు తండ్రి.

"ఆన్ సెట్లింగ్స్" అని రాశాను నాన్నా..." అంటున్నాడు కొడుకు.

ఓ. వెంకటేశ్వరరావు

# రిక్షావాలా!

ఖమ్మం బస్‌స్టాండ్ రద్దీగా వుంది. బయట రిక్షాల అడ్డాకూడా అలాగే ఉంది. అక్కడి రిక్షావాలాలలో విజయ్ కొట్టొచ్చినట్టుగా కనిపిస్తున్నాడు. కారణం అతను అండర్ గ్రాడ్యుయేట్. నిరుద్యోగి. ఎంతో కాలం ఉద్యోగం కొరకు ఎదురు చూసిన ఫలితమే ఈ రిక్షావాలా వేషం.

బస్ స్టాండ్ నుండి ఓ భారీ కాయం సూటిగా విజయ్ వద్దకు వచ్చి, చెరువు బజార్‌కు బేరం కుదుర్చుకొని రిక్షా ఎక్కాడు. అతి కష్టం మీద అయాసంతో ఆ భారీ మనిషిని గమ్యానికి చేర్చి పైసల కోసం ఆ మనిషి వైపు చూశాడు. జేబులన్నీ వెతికి రెండు వందనోట్లు



ఒక లాటరీ టికెట్టు, మూడు రూపాయి నోట్లు తీశాడు. విజయ్ వద్ద చిల్లర లేదు. తనకు రావలసింది నాలుగు రూపాయలే. ఆ భారీ మనిషి మూడు రూపాయలూ మరియూ ఎంత వద్దని చెప్పినా వినకుండా లాటరీ టిక్కెట్టు కూడా అంటగట్టాడు.

విజయ్ కు రోజులు భారంగా గడుస్తున్నాయి. భార్యకు కట్టుకోవడానికి సరైన చీర లేదు. పిల్లలకు లాగుంటే చొక్కా వుండదు. చొక్కా వుంటే లాగు వుండదు. ఇంక చదువు చెప్పించే ఓపిక ఎక్కడిది.

ఆ రోజు అతని జీవితంలో మలుపు తిరిగిన రోజు. విజయ్ ఆనందానికి అవధులు లేవు. ఆ రోజున ఆ భారీ మనిషి ఇచ్చిన లాటరీ టిక్కెట్టుకు ఫస్ట్ ప్రైజ్ లక్ష రూపాయలు రావడమే. విజయ్ జీవితం మారి పోయింది. ఆ డబ్బుతో ఓ వ్యాపారం మొదలు పెట్టాడు. అదృష్టదేవత పంచకళ్యాణి గుర్రమ్మీద పరుగులు తీస్తోంది. ఆర్నెల్లు తిరగకుండానే ఖమ్మంలోని ధనవంతుల లిస్టులో చేరిపోయాడు.

అతని భార్య కాలు క్రింద పెట్టదు. ఒకసారి కట్టిన చీర మళ్లీ తిరిగి కట్టదు. యిక పిల్లలు— హైదరాబాద్‌లో పేద్ద పేరున్న రెసిడెన్సియల్ స్కూల్‌లో చదువుతున్నారు. ఇక విజయ్‌కు క్షణం తీరికుండదు. ఎప్పుడూ టూర్లే, ఉన్నా బిజినెస్‌లు చూసుకునే టైం లేదు.

హడావిడిగా హైదరాబాద బయలు దేరాడు. కారణం సి.ఎమ్. గారితో స్పెషల్ అపాయింట్‌మెంట్. మారుతీ కారు ఝూంమంటు రోడ్డు వెంట దూసుకు పోతోంది. అతని ఆలోచనలు గతం వైపుకు మళ్ళాయి. తను ఇలాంటి జీవితం గడపాలని తన రిక్షాలో పడుకొని ఎన్ని వందల సార్లు కలలు కనలేదు. ఆ కోరిక ఇప్పటికి తీరింది.

రిక్షాబాబు..... ఓ రిక్షాబాబు వి.డి.ఓ. కాలనీకి వస్తావా? అని పెద్దగా తట్టి లేపడంతో ఈ లోకం లోకి వచ్చి పడ్డ విజయ్‌కి ఇది కూడా కలేనని అర్థం కావడానికి ఐదు నిమిషాలు పట్టింది. ఇక తన బ్రతుకు కలల బ్రతుకేనా అని, నిరాసగా రిక్షాని వి.డి.ఓ. కాలనీ వైపు మళ్ళించాడు పాపం విజయ్.

— రామడుగు వసంత కుమార్